B2B SOFTWARE TECHNOLOGIES LIMITED

6-3-1112, 3rd & 4th Floor, AVR Towers, Begumpet, Hyderabad-16 Phone: 040-23372522. Fax: 040-23322385. **Email:** Investorservice@b2bsoftech.com. **www.b2bsoftech.com** CIN: **L72200TG1994PLC018351**

NOTICE

This is to inform you that pursuant to Regulation 29(1)(a) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 a meeting of the Board of Directors of **B2B SOFTWARE TECHNOLOGIES LIMITED** will be held on **Saturday the 20th of May, 2017** at **12.00 Noon** at its Registered Office at 3rd and 4th Floor, AVR Tower, 6-3-1112, Behind Westside Showroom, Begumpet, Hyderabad – 500016 inter alia to consider and approve Audited Financial results (Both Standalone and Consolidated) for the Quarter and year ended **31st March 2017.**

For and on behalf of the Board
B2B Software Technologies Limited
Sd/-
V Bala Subramanyam
Executive Director
DIN: 06399503

Place: Hyderabad
Date: 10/05/2017

SAMKRG PISTONS AND RINGS LIMITED

Sam PISTON & RINGS

1-201, Divyashakti Complex, 7-1-58, Ameerpet, Hyderabad - 500 016.
CIN : L28920TN1991PLC020232

AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED AND YEAR ENDED 31ST MARCH, 2017 (₹ in Lacs)

Sr. No.	Particulars	Quarter ended 31.03.2017	Year ended 31.03.2017	Quarter ended 31.03.2016
1	Total Income from operations (Net)	6502.57	25159.66	6482.70
2	Net Profit from Ordinary Activities after tax	466.77	1945.66	231.12
3	Net Profit(Loss) for the period after tax (after extraordinary items)	466.77	1945.66	231.12
4	Paid-up equity share capital (Face Value of the Share Rs.10)	982.05	982.05	982.05
5	Reserves excluding Revaluation Reserves as per balance sheet of previous accounting year	-	9993.09	-
6	Earnings Per Share (EPS)(Face value of Rs.10/-each)			
i	a) Basic and diluted EPS before Extraordinary Items (Not annualized) - in Rs.	4.75	19.81	2.35
ii	b) Basic and diluted EPS after Extraordinary items (Not annualized) - in Rs.	4.75	19.81	2.35

Notes:
1. The above results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at its meeting held on 10th May, 2017.
2. These financial results are published pursuant to Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.
3. The Board of Directors recommended for Dividend @ 4.50/- per share (45%) of Rs.10/- each for the financial the year 2016-17 vide resolution passed in board in the the board meeting held on 10th May 2017
4. The above is an extract of the detailed format of Quarterly/ Annual Results filed with Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/ Annually Financial Results are available on the Stock Exchange websites namely **www. Bseindia.com**

By order of the Board
Sd/-
S.D.M. RAO
Chairman & Managing Director

Place : Hyderabad
Date : 10.05.2017

GOVERNMENT OF TAMIL NADU

PUBLIC WORKS DEPARTMENT

SUPERINTENDING ENGINEER (ELECTRICAL), PWD, ELECTRICAL CIRCLE, MADURAI-2

TENDER NOTICE No.3 & 4/2017-18

For and on behalf of the Governor of Tamilnadu, sealed tenders will be received by the Superintending Engineer, PWD., Electrical Circle, Madurai for the works mentioned below up to **3.00 PM** on the date specified below. The tenders will be opened by the Superintending Engineer, PWD., on the same day by **3.30 PM.**, in the presence of those tenderers who choose to be present.

Sl. No.	Tender Notice/ Tender Number	Name of work	EMD	Period of Completion	Cost of tender schedule and sales tax (VAT)	Qualification Criteria
1	5 / 17-18	Renewal of LT Cable mains, Switch Gears, Distribution Boards and Special Repair to HT supply Equipment in Madurai Bench of Madras High Court at Madurai. **(Approximate value of work Rs.68,03,541/-) (Rated Tender System)**	Rs. 44,100/-	120 days	CTS Rs.15000/- ST (VAT) Rs.750/- Tender Schedule can be obtained from **www.tenders.tn.gov.in** at free of cost	Registered electrical contractor in **PWD,** Government of Tamilnadu with Class II Registration upto Rs.75.00 lakhs and above with valid **ESA/EA** license. Copies of Registration Live certificate for the year 2017-18 and valid **ESA/EA/** License duly attested by Gazatted Officer should be enclosed along with the requisition letter for issue of tender documents.
2	6 / 17-18	Providing additional 2 Nos 13 Person Capacity machine room less, Gearless Passenger Lift in the newely constructed Ulaga Tamil Sangam Building at Madurai. **(Approximate Value of work Rs.32,80,000/-) (Rated Tender System)**	Rs. 26,400/-	120 days	CTS Rs.9000/- ST (VAT) Rs.450/- and also Tender Schedule can be obtained from **www.tenders.tn.gov.in** at free of cost	Lift manufacturers only and Certificate of Registration obtained from Chief Electrical Inspector to Government under Tamilnadu lifts Act 1997 should be furnished. Previous experience in supply and erection of lifts should also be furnished. The above certificates should be furnished along with tender documents.

Note: Website address **http://www.tenders.tn.gov.in** OR **http://www.tntenders.gov.in** for free downloading

The Date of receipt tender	**31.05.2017** up to **3.00 PM**
The Date of Opening tender	**31.05.2017** at **3.30 PM**
Tender schedule will be available from	**12.05.2017** to **30.05.2017**
The Cost of tender schedule and EMD should be remitted In favour of	for Sl.No.1 & 2 : **Electrical Engineer, PWD, Electrical Division, Madurai**

DIPR/1993/Tender/2017

Superintending Engineer, PWD., Electrical Circle, Madurai-2

HDFC MUTUAL FUND

www.hdfcfund.com

HDFC Asset Management Company Limited

A Joint Venture with Standard Life Investments
CIN: U65991MH1999PLC123027

Registered Office: HDFC House, 2nd Floor, H.T. Parekh Marg, 165-166, Backbay Reclamation, Churchgate, Mumbai - 400 020. Phone: 022 66316333 • Toll Free Nos: 1800-3010-6767 / 1800-419-7676 Fax: 022 22821144 • e-mail: cliser@hdfcfund.com • Visit us at: www.hdfcfund.com

NOTICE

NOTICE is hereby given that HDFC Trustee Company Limited, the Trustee to HDFC Mutual Fund has approved the declaration of dividend in the following Plan(s) launched under the Scheme(s) of HDFC Mutual Fund and fixed **Tuesday, May 16, 2017** (or the immediately following Business Day, if that day is not a Business Day) as the Record Date for the same:

Name of the Scheme / Plan / Option	NAV as on May 09, 2017 (₹ per unit)	Amount of Dividend (₹ per unit)	Impact of Dividend Distribution on NAV (₹ per unit)	Face Value (₹ per unit)
Plans launched under HDFC Fixed Maturity Plans - Series 29:				
HDFC FMP 384D March 2014 (1) - Regular Option - Normal Dividend Option	11.7458	Distributable surplus, as reduced by applicable statutory levy	Distributable surplus	10.00
HDFC FMP 390D March 2014 (1) - Direct Option - Normal Dividend Option	11.7642			
HDFC FMP 390D March 2014 (1) - Regular Option - Normal Dividend Option	11.7463			
HDFC FMP 378D March 2014 (1) - Direct Option - Normal Dividend Option	11.7841			
HDFC FMP 378D March 2014 (1) - Regular Option - Normal Dividend Option	11.7595			
HDFC FMP 378D March 2014 (1) - Regular Option - Quarterly Dividend Option	10.0789			
Plans launched under HDFC Fixed Maturity Plans - Series 31:				
HDFC FMP 377D March 2014 (1) - Regular Option - Normal Dividend Option	11.7449	Distributable surplus, as reduced by applicable statutory levy	Distributable surplus	10.00
HDFC FMP 369D April 2014 (1) - Direct Option - Quarterly Dividend Option	10.0766			
HDFC FMP 369D April 2014 (1) - Regular Option - Quarterly Dividend Option	10.0754			
HDFC FMP 730D April 2014 (1) - Regular Option - Quarterly Dividend Option	10.0917			
HDFC FMP 730D April 2014 (1) - Direct Option - Normal Dividend Option	11.7401			
HDFC FMP 730D April 2014 (1) - Direct Option - Quarterly Dividend Option	10.0873			
HDFC FMP 730D April 2014 (1) - Regular Option - Normal Dividend Option	10.7293			

Pursuant to payment of dividend, the NAV of the Dividend Option(s) of the above Plan(s) would fall to the extent of payout and statutory levy, if any.

Income distribution will be done / Dividend will be paid to those Unit holders / Beneficial Owners whose names appear in the register of Unit holders maintained by the Mutual Fund / statement of beneficial ownership maintained by the Depositories, as applicable, under the Dividend Option(s) of the aforesaid Plan(s) as on the Record Date.

Intimation of any change of address / bank details should be immediately forwarded to the Investor Service Centres of HDFC Mutual Fund (for units held in non-demat form) / Depository Participant (for units held in demat form).

For **HDFC Asset Management Company Limited**
Sd/-
Chief Compliance Officer

Place : Mumbai
Date : May 10, 2017

MUTUAL FUND INVESTMENTS ARE SUBJECT TO MARKET RISKS, READ ALL SCHEME RELATED DOCUMENTS CAREFULLY.

This is only an advertisement for information purposes and not for publication or distribution directly or indirectly outside India and not for distribution to, or for the account or benefit of, any U.S. person (as defined in Regulation S under the U.S. Securities Act of 1933, as amended) or in or into the United States of America. This is not an announcement for the offer document.

Mahindra LIFESPACES

MAHINDRA LIFESPACE DEVELOPERS LIMITED

Mahindra Lifespace Developers Limited (The **"Company"**) was incorporated on March 16, 1999 under the Companies Act, 1956. For further details of the change in name and registered office of the Company, please see *"History and Certain Corporate Matters"* on page 132 of the Letter of Offer (**"LOF"**).
Registered and Corporate Office: 5th Floor, Mahindra Towers, Worli, Mumbai 400 018, **Corporate Identification No.:** L45200MH1999PLC118949, **Tel:** +91 (22) 6747 8600; **Fax:** +91 (22) 2497 5084, **Contact Person:** Suhas Kulkarni, Senior Vice President – Legal, Company Secretary and Compliance Officer, **E-mail:** rights@mahindra.com; **Website:** www.mahindralifespaces.com

PROMOTER: MAHINDRA AND MAHINDRA LIMITED

ISSUE OF 10,273,600 EQUITY SHARES WITH A FACE VALUE OF ₹ 10 EACH FOR CASH AT A PRICE OF ₹ 292 PER EQUITY SHARE INCLUDING A PREMIUM OF ₹ 282 PER EQUITY SHARE ("RIGHTS EQUITY SHARES") FOR AN AMOUNT AGGREGATING TO ₹ 2,999.89 MILLION ON A RIGHTS BASIS TO THE ELIGIBLE EQUITY SHAREHOLDERS OF THE COMPANY IN THE RATIO OF ONE RIGHTS EQUITY SHARE FOR EVERY FOUR FULLY PAID-UP EQUITY SHARES HELD BY SUCH ELIGIBLE EQUITY SHAREHOLDERS ON THE RECORD DATE, THAT IS ON MARCH 31, 2017 (THE "ISSUE"). THE ISSUE PRICE OF EACH RIGHTS EQUITY SHARE IS 29.20 TIMES THE FACE VALUE OF THE EQUITY SHARE. FOR FURTHER DETAILS, PLEASE SEE "TERMS OF THE ISSUE" ON PAGE 475 OF THE LOF. THE ENTIRE ISSUE PRICE FOR THE RIGHTS EQUITY SHARES WAS PAYABLE ON APPLICATIONS.

BASIS OF ALLOTMENT

The Board of Directors of the Company thanks all the investors for their response to the Issue, which opened for subscription on April 12, 2017 and closed on April 26, 2017. The total number of Composite Application Forms ("CAFs") received were 16,433 for 13,270,602 Equity Shares which is 129.18% times of the Issue size in terms of number of equity shares applied for (and includes the subscription by the Promoters and Promoter Group as disclosed in the Letter of Offer). The Basis of Allotment was finalized on May 4, 2017 in consultation with the BSE Limited (**"BSE"**), the Designated Stock Exchange.
The Basis of Allotment has been approved and 10,263,388 Equity Shares have been allotted on May 5, 2017. All valid CAFs (including ASBA) have been considered for Allotment. The break-up of valid CAFs (including ASBA applications) is given below:

1. Basis of Allotment:

Category	No.of Valid Applications (Including ASBA Applications) Received	No. of Rights Equity Shares accepted and allotted against Rights Entitlement (A)	No. of Rights Equity Shares Accepted and Allotted against Additional Applied (including Fractional Allotment) (B)	Total Rights Equity Shares accepted and allotted (A+B)
Shareholders	15,385	9,655,823	546,748	10,202,571
Renouncees	822	60,817	0	60,817
Total	**16,207**	**9,716,640**	**546,748**	**10,263,388***

* The Rights Entitlement on 40,851 Equity Shares, the allotment of which has been kept in abeyance in accordance with Section 206A of the Companies Act, 1956 (corresponding to Section 126 of the Companies Act, 2013), till such time the title of the bona-fide owner of the Equity Shares is certified by the concerned Stock Exchange or the Special Court (Trial of Offences relating to transaction in Securities). Hence, the number of Rights Equity Shares excludes 10,212 Rights Equity Shares which are kept in abeyance.

2. Information regarding total Applications received (including ASBA applications received):

Category	Applications Number	Applications %	Rights Equity Shares Applied for Number	Rights Equity Shares Applied for Value (₹)	Rights Equity Shares Applied for %	Rights Equity Shares Allotted Number	Rights Equity Shares Allotted Value (₹)	Rights Equity Shares Allotted %
Shareholders	15,547	94.61	13,181,066	3,848,951,102.75	99.32	10,202,571	2,979,150,732	99.41
Renouncees	886	5.39	89,536	26,170,216.00	0.68	60,817	17,758,564	0.59
Total	**16,433**	**100.00**	**13,270,602**	**3,875,121,318.75**	**100.00**	**10,263,388**	**2,996,909,296**	**100.00**

Out of the total 16,433 CAFs received (including 4,585 ASBA applications), 226 CAFs (including 77 ASBA CAFs) towards 41,736 Equity Shares were rejected on technical grounds.
The refund instructions to the SCSBs for unblocking of funds were given on May 4, 2017 and to Refund Bank for transfer of funds were given on May 5, 2017 and the dispatch of refund orders, allotment advice and physical certificates to the Allottees, as applicable, have been completed on May 9, 2017. The Company has filed the listing applications with the BSE on May 8, 2017 and with the National Stock Exchange of India Limited (**"NSE"**) on May 9, 2017. The credit in respect of allotment of the Equity Shares in dematerialized form in National Securities Depository Limited and Central Depository Services (India) Limited, as applicable, to the respective demat account of the investors was completed on May 9, 2017. The fully paid up Equity Shares are admitted to dealings on the BSE and NSE with effect from May 11, 2017, pursuant to their trading approval vide circulars dated May 10, 2017 and shall be traded under the existing ISIN Code INE813A01018. This information has been posted on the website of the BSE (http://www.bseindia.com) and the NSE (http://www.nseindia.com).
The Abridged Letter of Offer ("ALOF") and Composite Applications Form ("CAF") shall be dispatched to non-resident Eligible Equity Shareholders at their Indian address only as provided to the Company.
NO OFFER IN THE UNITED STATES
The Rights Entitlements and the Rights Equity Shares have not been and will not be registered under the United States Securities Act, 1933, as amended ("Securities Act"), or any U.S. state securities laws and may not be offered, sold, resold or otherwise transferred within the United States of America or the territories or possessions thereof ("United States" or "U.S.") or to, or for the account or benefit of, "U.S. persons" (as defined in Regulation S under the Securities Act ("Regulation S")), except in a transaction not subject to, or exempt from the registration requirements of the Securities Act. There is no intention to register any portion of the Issue or any of the securities described herein in the United States or to conduct a public offering of securities in the United States. The Rights Entitlements referred to in LOF are being offered in India, but not in the United States. The offering to which the LOF and ALOF relates is not, and under no circumstances is to be construed as, an offering of any securities or rights for sale in the United States or as a solicitation therein of an offer to buy any of the said securities or rights. Accordingly, the LOF / ALOF and the enclosed CAF should not be forwarded to or transmitted in or into the United States at any time. In addition, until the expiry of 40 days after the commencement of the Issue, an offer or sale of Rights Entitlements or Rights Equity Shares within the United States by a dealer (whether or not it is participating in the Issue) may violate the registration requirement of the Securities Act. Neither the Company nor any person acting on behalf of the Company will accept subscriptions or renunciation from any person, or the agent of any person, who appears to be, or who the Company or any person acting on behalf of the Company has reason to believe, is in the United States when the buy order is made. Envelopes containing a CAF should not be postmarked in the United States or otherwise dispatched from the United States or any other jurisdiction where it would be illegal to make an offer under the LOF, no payments for subscribing for the Rights Equity Shares shall be made from US bank accounts and all persons subscribing for the Rights Equity Shares and wishing to hold such Equity Shares in registered form must provide an address for registration of the Equity Shares in India. The Company is making this issue of Equity Shares on a rights basis to the Eligible Equity Shareholders of the Company and the LOF, ALOF and CAF will be dispatched to the Eligible Equity Shareholders who have an Indian address. Any person who acquires Rights Entitlement and the Rights Equity Shares will be deemed to have declared, represented, warranted and agreed: (i) that it is not and that, at the time of subscribing for the Rights Equity Shares or the Rights Entitlements, it will not be, in the United States when the buy order is made; (ii) it is not a U.S. Person and does not have a registered address (and is not otherwise located) in the United States; and (iii) is authorised to acquire the Rights Entitlements and the Rights Equity Shares in compliance with all applicable laws, rules and regulations. The Company reserves the right to treat as invalid any CAF which: (i) does not include the certification set out in the CAF to the effect that the subscriber does not have a registered address (and is not otherwise located) in the United States and is authorised to acquire the Rights Entitlement and the Rights Equity Shares in compliance with all applicable laws and regulations; (ii) appears to the Company or its agents to have been executed in or dispatched from the United States; (iii) where a registered Indian address is not provided; or (iv) where the Company believes that CAF is incomplete or acceptance of such CAF may infringe applicable legal or regulatory requirements; and the Company shall not be bound to allot or issue any Rights Equity Shares or Rights Entitlement in respect of any such CAF. Rights Entitlement may not be transferred or sold to any person in the United States.
DISCLAIMER CLAUSE OF SEBI: Submission of DLOF to SEBI should not in any way be deemed or construed that SEBI has cleared or approved the DLOF. The investors are advised to refer to the full text of the **"Disclaimer Clause of SEBI"** on page 464 of the LOF.
DISCLAIMER CLAUSE OF BSE (Designated Stock Exchange): It is to be distinctly understood that the permission given by BSE Limited should not, in anyway, be deemed or construed that the LOF has been cleared or approved by BSE Limited; nor does it certify the correctness or completeness of any of the contents of the LOF. The investors are advised to refer to the full text of the **"Disclaimer Clause of BSE"** on page 467 of the LOF.
DISCLAIMER CLAUSE OF NSE: It is to be distinctly understood that the permission given by the National Stock Exchange of India Limited should not in any way be deemed or construed that the LOF has been cleared or approved by the National Stock Exchange of India Limited nor does it certify the correctness or completeness of any of the contents of the LOF. The investors are advised to refer to the full text of the **"Disclaimer clause of NSE"** on page 468 of the LOF.
All capitalised terms used but not defined herein shall have the meanings assigned to them in the LOF.

LEAD MANAGER TO THE ISSUE	REGISTRAR TO THE ISSUE	COMPANY SECRETARY & COMPLIANCE OFFICER
ICICI Securities **ICICI Securities Limited** ICICI Centre, H.T. Parekh Marg, Churchgate, Mumbai 400 020 **Tel:** +91 (22) 2288 2460; **Fax:** +91 (22) 2282 6580 **E-mail:** mldl.rights@icicisecurities.com **Website:** www.icicisecurities.com **Investor Grievance E-mail:** customercare@icicisecurities.com **Contact Person:** Rupesh Khant/ Shekher Asnani **SEBI Registration No:** INM000011179	KARVY Computershare **Karvy Computershare Private Limited** Karvy Selenium, Tower B, Plot Nos. 31-32, Gachibowli, Financial District, Nanakramguda, Hyderabad 500 032 **Tel:** +91 (40) 6716 2222; **Fax:** +91 (40) 2343 1551 **E-mail:** mldl.cs@karvy.com; **Website:** www.karisma.karvy.com **Investor Grievance E-mail:** einward.ris@karvy.com **Contact Person:** M. Muralikrishna **SEBI Registration No.:** INR000000221	**Suhas Kulkarni** Senior Vice President – Legal, Company Secretary and Compliance Officer Mahindra Lifespace Developers Limited, 5th Floor, Mahindra Towers,Worli, Mumbai 400 018, **Tel:** +91 (22) 6747 8600, **Fax:** +91 (22) 2497 5084 **E-mail:** rights@mahindra.com Investors may contact the Registrar to the Issue or the Company Secretary and Compliance Officer for any pre-Issue/ post-Issue related matters such as non-receipt of letter of Allotment, credit of Rights Equity Shares or Refund Orders and such other matters. All grievances relating to the ASBA process may be addressed to the Registrar to the Issue, with a copy to the SCSB, giving full details such as name, address of the applicant, number of Rights Equity Shares applied for, amount blocked, ASBA Account number and the Designated Branch of the SCSB where the CAF, or the plain paper application, as the case may be, was submitted by the ASBA Investors.

THE LEVEL OF SUBSCRIPTION SHOULD NOT BE TAKEN TO BE INDICATIVE OF EITHER THE MARKET PRICE OF THE EQUITY SHARES OR THE BUSINESS PROSPECTS OF THE COMPANY.

For **MAHINDRA LIFESPACE DEVELOPERS LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
Suhas Kulkarni
Senior Vice President - Legal, Company Secretary and Compliance Officer
FCS 2427

Place: Mumbai
Date: May 10, 2017

Adfactors 60

CREST VENTURES

CREST VENTURES LIMITED

Registered Office: 111, Maker Chambers IV, 11th Floor, Nariman Point, Mumbai – 400021
Tel No: 022-4334 7000 Fax No: 022-4334 7002
CIN: L99999MH1982PLC102697 Website: www.crest.co.in Email: secretarial@crest.co.in

EXTRACT OF THE AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31ST MARCH, 2017

(₹ in Lakhs)

Particulars	STANDALONE Quarter ended 31.03.2017 Audited	STANDALONE Year ended 31.03.2017 Audited	STANDALONE Quarter ended 31.03.2016 Audited	CONSOLIDATED Quarter ended 31.03.2017 Audited	CONSOLIDATED Year ended 31.03.2017 Audited	CONSOLIDATED Quarter ended 31.03.2017 Audited
Total Income	481.50	2,110.40	1,480.80	1,517.32	4,906.76	2,035.92
Net Profit / (Loss) for the period before tax	76.80	403.24	1,003.26	181.23	607.07	1,075.34
Net Profit / (Loss) for the period after tax	42.55	332.00	1,109.13	1,199.22 ^	3,808.33^	1,949.20^
Equity Share Capital	2,605.48	2,605.48	1,737.00	2,605.48	2,605.48	1,737.00
Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the year	19,393.96*	19,393.96*	15,654.81**	30,754.45*	30,754.45*	23,569.18**
Earning per share (EPS) (in ₹) (on Weighted Average number of shares) (Face Value of ₹10/- each)						
Basic	0.18	1.43	5.78	5.19	16.46	10.15
Diluted	0.18	1.43	5.78	5.19	16.46	10.15

Notes:
1 * As on 31st March, 2017 , ** As on 31st March, 2016, ^ After Minority Interest & Share of Profit/(Loss) of Associates
2 The above results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at their meeting held on May 10, 2017.
3 The above is an extract of the detailed format of the Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosures Requirements) Regulations, 2015. The Quarterly Financial Results are available on the Company's website viz. www.crest.co.in and on the websites of BSE Limited and National Stock Exchange of India Limited viz. www.bseindia.com and www.nseindia.com respectively.

For *Crest Ventures Limited,*
Sd/-
Vijay Choraria
Managing Director
[DIN: 00021446]

Place : Mumbai
Date : May 10, 2017

ఏడాదిలోగా కాళేశ్వరం ప్రాజెక్టు

●వేగంగా సాగుతున్న పనులు:ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

టన్నెల్ పనులను పరిశీలిస్తున్న సీఎస్, డీజీపీ

పెద్దపల్లి, కెఎన్ఎన్: కాళేశ్వరం ప్రాజెక్టు పనులు ఏడాదిలోగా పూర్తవుతాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూర్య ఎస్‌పి సింగ్ పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా, నంది మేడారం వద్దప్యాకేజీ 6లో భాగంగా భూ అంతర్భాగంలో నిర్మిస్తున్న పంప్‌హౌజ్, సొరంగాల పనులను, కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపురం వద్ద ప్యాకేజీ 8లో భాగంగా నిర్మిస్తున్న టన్నెల్ పనులను ఉన్నతాధికారుల బృందంతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ 2018 కల్లా కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనులు పూర్తవుతాయని, వేగవంతంగా పనులు కొనసాగుతున్నాయన్నారు. అధికారులు అంకిత భావంతో పని చేస్తున్నారని, ప్రాజెక్టుల నిర్మాణంతో తెలంగాణ సస్యశ్యామలమవుతుందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు పూర్తయితే సాగు, తాగునీటి ఇబ్బందులు పూర్తిగా తొలిగిపోతాయన్నారు. కోర్టు ఆదేశాలతో అడ్డంకులు తొలిగిపోయాయని, భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయడంతోపాటు నిర్మాణ పనులను వేగవంతం చేస్తామన్నారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. పనుల వివరాలను నీటి పారుదలశాఖ ముఖ్య కార్యదర్శి జోషి సీఎస్‌కు వివరించారు. నిర్మాణ పనులను రాష్ట్ర డీజీపీ అనురాగ్‌శర్మ, ఇంటలిజెన్స్ ఐజీ నవీన్‌చంద్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. ఉన్నతాధికారుల బృందం పర్యటన సందర్భంగా డిఐజి రవివర్మ, రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్ జిత్ దుగ్గల్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కాళేశ్వరంలో విద్యుత్ లైన్ల విస్తరణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా 27వ ప్యాకేజీలో రూ.30కోట్ల వ్యయంతో 33కెవి సరఫరా లైన్‌ను ఏర్పాటుచేస్తుండగా.. దీనిని గుండంపల్లి ఎస్సారెస్పీ వరకు విస్తరించేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రూ.4.34కోట్ల వ్యయంతో 33కెవి సప్లయ్ లైన్‌ను 5.4మెగావాట్ల లోడ్‌తో ఏర్పాటుచేసేందుకు అనుమతినిచ్చినట్లు నీటిపారుదల శాఖ స్పెషల్ సిఎస్ ఎస్‌కె జోషి తెలిపారు.

ఎస్సారెస్పీ స్టేజ్-1 మరమ్మత్తులకు నిధులు మంజూరు

ఎస్సారెస్పీ స్టేజ్-1 మరమ్మత్తులకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. నిర్మాణాల మరమ్మత్తులుచ లైనింగ్, డిస్ట్రిబ్యూటరీల మరమ్మత్తులకు రూ.96.50లక్షలు మంజూరుచేసినట్లు నీటిపారుదల శాఖ స్పెషల్ సిఎస్ జోషి తెలిపారు.

ప్రభుత్వ స్కూళ్ల మూసివేత వద్దు

●సీఎం కేసీఆర్‌కు ఆర్. కృష్ణయ్య లేఖ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: విద్యార్థులు తక్కువ మంది ఉన్నారనే సాకుతో ప్రభుత్వ స్కూల్స్‌ను మూసివేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్రంలో తక్షణం అవసరం ఉన్న 10వేల మంది ఉపాధ్యాయులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకు బుధవారం లేఖ రాశారు. 20 మంది లోపు పిల్లలు ఉన్నారనే సాకుతో ప్రభుత్వ స్కూల్స్‌ను మూసేయాలనుకోవడం సరైంది కాదని కృష్ణయ్య తన లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోవడంతోపాటు సరైన మౌలిక వసతులు కల్పించకపోవడంతోనే విద్యార్థులు చేరడం లేదని అన్నారు. ఉపాధ్యాయులు ఉండి, మౌలిక వసతులు ఉంటే తప్పకుండా విద్యార్థులు ప్రభుత్వ స్కూల్స్‌లోనే చేరతారని అన్నారు. దీంతో ఎస్సీ, ఎస్టీ బీసీల విద్యార్థులు విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను గమనించకుండా టెక్నికల్ అంశాలతో నిర్ణయం తీసుకోకూడదని అన్నారు. రాష్ట్రంలోని అన్నిరకాల టీచర్ పోస్టులు కలిపి 40 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ స్కూల్స్‌ను మూసేస్తే కేజీ టు పీజీ ఉచిత ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు.

మెడికల్ ఫీజుల పెంపు వద్దు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పీజీ మెడికల్ విద్య సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నదని బీజేపీఎల్పీ నేత కిషన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ మెడికల్ ఫీజులను పెంచడం సరికాదని ఆయన విమర్శించారు. టీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు చెందిన వారికే ఎక్కువగా మెడికల్ కాలేజీలు ఉన్నాయని, వారికి ప్రజల సొమ్మును దోచిపెట్టడానికే ప్రభుత్వం ఫీజులు పెంపు నిర్ణయాన్ని తీసుకున్నదని ఆయన మండిపడ్డారు. బుధవారం ఆయన అసెంబ్లీ ఆవరణలోని ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పెంపును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మెడికల్ ఫీజు పెంపు విషయంపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 90 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే ఉన్నారని ఆయన వివరించారు. మంగళవారం కురిసిన అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. మిర్చికి సంబంధించిన మద్దతు ధర విషయంలో బీజేపీ నేతలకు అవగాహన లేదని టీఆర్ఎస్ నాయకులు చేసే విమర్శలను ఆయన ఖండించారు. కేంద్రం ఇచ్చిన మద్దతు ధరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరికొంత ఎక్కువగా చెల్లించి ఆదుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరికాదని, ఈ విషయమై బీజేపీ ఆందోళన నిర్వహిస్తుందని హెచ్చరించారు.

హక్కులు కాలరాస్తున్న టీఆర్ఎస్ సర్కార్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: టీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణలో నిర్బంధం విధించి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని ఆయన మండిపడ్డారు. ఇందిరా పార్కు వద్ద ధర్నాచౌక్‌ను పునరుద్దరించే వరకు పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు. ధర్నాచౌక్ పునరుద్ధరించాలని గురువారం డీజేపీ అనురాగ్‌శర్మను కలిసి వినతిపత్రం అందజేస్తామని, 12న ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మౌనదీక్ష చేపడుతామని ఆయన తెలిపారు. ధర్నాచౌక్ పరిరక్షణ కోసం చేపట్టిన దీక్షలో బుధవారం కవులు, రచయితలు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ధర్నాచౌక్‌ను పునరుద్ధరించాలని కొత్తగూడెం, మహబూబ్‌నగర్ జిల్లాలో నిరసనలు చేపట్టగా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి టెంట్లను కూల్చివేశారని ఆయన తెలిపారు. ధర్నాచౌక్ విషయంపై గవర్నర్ నరసింహన్, హోం మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసిన ఫలితం లేదన్నారు. గత 25 రోజులుగా చేపడుతున్న నిరసన దీక్షలలో ఇప్పటి వరకు దాదాపు 3 వేల మంది వరకు దీక్షలు చేపట్టారని టీజేఏసీ చైర్మన్ కోదండరామ్, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు పేర్కొన్నారు. విరసం నాయకుడు వరవరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అంటే టీఆర్ఎస్ రావడం కాదన్నారు.

ప్రతిష్ఠాత్మకంగా ప్లీనరీ: టీ.వైకాపా

హైదరాబాద్, ఆంధ్రప్రభ: త్వరలో ఏపీ రాజధాని అమరావతి కేంద్రంగా జరగనున్న వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని తెలంగాణ వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ నేతలు నిర్ణయించారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర విభాగం ముఖ్యనేతల సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు గట్టు శ్రీకాంత రెడ్డి అధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణలోని అన్ని జిల్లాలనుంచి పార్టీ ప్లీనరీకి ముఖ్యనేతలను ఆహ్వానించాలని నిర్ణయించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి రోజున జరిగే పార్టీ ప్లీనరిలో రాజకీయ పరమైన అంశాలతోపాటు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కూడా అజెండాలో చేర్చాలని నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ తెలంగాణ విభాగం ప్రధాన కార్యదర్శులు , జిల్లా ఇంచార్జిలు, జిల్లాపార్టీ అధ్యక్షులు, ముఖ్యనేతలు కార్యక్రమానికి హాజరయ్యారు.

ఇందిరా క్రాంతిపథం ఉద్యోగులకు
అదనపు అలవెన్సులు రద్దు?

●గతంలో జారీ చేసిన సర్క్యులర్‌ను కొనసాగించే యత్నం ●బడ్జెట్ నిధులపై బీఆర్ఓ విడుదల ●అయినా అలవెన్సులపై స్పష్టత ఇవ్వని అధికారులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న తెలంగాణ పల్లె ప్రగతి (టీఆర్ఐజీపీ)లో పనిచేస్తున్న ఇందిరా క్రాంతిపథం ఉద్యోగులకు ఇస్తున్న అదనపు అలవెన్సులను రద్దు చేసింది. ఈ మేరకు తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సర్క్యులర్ గతంలో జారీ చేసినట్లు తెలిసింది. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించిన అదనపు అలవెన్సులు ఇవ్వడం లేదని సర్క్యులర్‌లో పేర్కొన్నట్లు తెలిసింది. ఇదే సర్క్యులర్‌ను కొనసాగించాలని సెర్ప్ అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. దీనిపై గతంలో ఉద్యోగులు ఉన్నతాధికారులను అడిగితే బడ్జెట్ లేదని సాకు చూపారు. ఏప్రిల్ నుంచి అమలయ్యే నూతన ఆర్థిక సంవత్సరంలో అలవెన్సులు ఇస్తారని ఉద్యోగులు ఆశించినట్లు సమాచారం. తీరా రాష్ట్రప్రభుత్వం పల్లె ప్రగతికి కేటాయించిన నిధులకు పరిపాలన మంజూరు కూడా ఇచ్చినట్లు సమాచారం. కానీ ఉద్యోగులు అలవెన్సులపై సెర్ప్ అధికారులు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని తెలిసింది. దీంతో పలు అనుమానాలకు దారీ తీస్తున్నట్లు తెలిసింది. అలవెన్సులపై స్పందన లేకపోవడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది. సెర్ప్‌లో పరిణామాలను చూస్తుంటే ఇక నుంచి పల్లెప్రగతికి బాధ్యతలు నిర్వర్తిస్తున్న సిబ్బందికి అలవెన్సులు ఇచ్చే పరిస్థితి లేదని సమాచారం. ఈ పథకానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.11.49 కోట్లు కేటాయించడంతో సిబ్బందికి అదనపు అలవెన్సులు ఇవ్వడం కష్టమని సెర్ప్ అధికారులు యోచిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా గత రెండేళ్లుగా ఈ పథకానికి రూ.7.5కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిధులను వెచ్చించింది. ఈ నిధులతో ఎలాంటి కార్యకలపాలు చేయలేక కేవలం జీవనోపాధుల సంఘాలను తయారు చేసేందుకే సిబ్బంది పరిమితమైనట్లు తెలిసింది. అంతేకాకుండా సిబ్బందికి పెద్దగా పనిలేకున్నా కూడా అలవెన్సులను ఇచ్చామని అధికారులు చెబుతున్నారు. పల్లె ప్రగతికి ప్రభుత్వం నిధులు సరిగ్గా కేటాయించకపోవడంతో అలవెన్సులు ఇవ్వడం కష్టంగా ఉన్నట్లు సమాచారం.

వాస్తవానికి ఈ ఏడాది బడ్జెట్‌లో పల్లెప్రగతి కార్యక్రమాన్ని అమలు చేసేందుకు రూ.150కోట్ల వరకూ నిధులను కేటాయించాలని ప్రభుత్వానికి అధికారులు ప్రతిపాదనలను పంపించారు. కానీ రూ.11.49కోట్లతోనే బడ్జెట్‌లో సరిపెట్టింది. దీంతో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని అమలు చేయడం కష్టమని



అధికారులు చెబుతున్నట్లు సమాచారం. పల్లెప్రగతి కార్యక్రమాలను చేసేందుకు అయా మండలాల్లోని ఐకేపీ సిబ్బందికే రాత పరీక్షలను నిర్వహించి ఎంపిక చేసింది. వీరికి ఐకేపీ పనులతోపాటు పల్లె ప్రగతి కార్యకలపాలను కూడా నిర్వర్తించేందుకు బాధ్యతలను అప్పగించింది. ఈ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు అదనంగా ప్రతినెల రూ.5వేలు అలవెన్సులను సెర్ప్ అందిస్తుంది. ఒక్కసారిగా అలవెన్సులను రద్దు చేయడంతో ఉద్యోగస్తులు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా రాష్ట్రప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమానికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో నిధుల కొరత వల్ల అదనపు అలవెన్సులు ఇవ్వడం భారంగా మారనున్నట్లు తెలిసింది. అంతేకాకుండా ప్రస్తుతం పల్లె ప్రగతి కార్యక్రమాలను కూడా సిబ్బంది చేయడం లేదని, దీనివల్ల అదనపు భారం ఎందుకని సెర్ప్ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని అలవెన్సులను రద్దు చేస్తూ సర్క్యులర్‌ను జనవరి నెలలో జారీ చేసినట్లు తెలిసింది. పరిపాలన ఖర్చులను తగ్గించేందుకు ఇలాంటి చర్యలు తీసుకున్నదేమోనని తెలుస్తోంది. ప్రపంచబ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందంలో పరిపాలన ఖర్చులు కలిసి రూ.600కోట్లు వెచ్చించనున్నట్లు పేర్కొన్నది. దీనిద్వారా సిబ్బందికి అదనపు అలవెన్సులను భరించింది. ఇటీవల కాలంలో ప్రపంచబ్యాంకు బృందం రాష్ట్రంలో పర్యటించి కార్యక్రమం అమలు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో భవిష్యత్‌లో నిధుల ఇబ్బందులు రాకుండా పరిపాలన ఖర్చులను తగ్గించేందుకు సెర్ప్ అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

పల్లెప్రగతి పథకానికి ఒక్కపక్కా నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతుంటే.. మరోపక్కా మరో 110 మండలాల్లో అమలు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో 260 మండలాల్లో పల్లె ప్రగతి కార్యక్రమం అమలు కానున్నట్లు తెలుస్తోంది. మండలాలను పెంచి, సిబ్బందికి అలవెన్సులు రద్దు చేయడమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీంతో ఈ పథకాన్ని ఎత్తివేస్తారా? కొనసాగిస్తారా? అనే అనుమానాలు వ్యక్తమౌతున్నట్లు తెలిసింది.

ప్రభుత్వ డాక్టర్ల ఆందోళన విరమణ

●నేడు ప్రకటించనున్న ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ ●అన్ని డిమాండ్లకు ప్రభుత్వ అంగీకారం ●మూడు నెలల్లో పరిష్కారానికి హామీ ●పరిష్కరించకుంటే మెరుపు సమ్మెకు దిగాలనుకుంటున్న అసోసియేషన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: నెల 10 రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న ప్రభుత్వ డాక్టర్లు తమ ఆందోళనను విరమించనున్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రితో అసోసియేషన్ నేతలు జరిపిన చర్చల సందర్భంగా ప్రభుత్వం డాక్టర్ల సమస్యలను పరిష్కరించడానికి అంగీకరించడంతో ప్రభుత్వ డాక్టర్లు తమ ఆందోళనను విరమించడానికి సిద్ధపడ్డారు. ప్రభుత్వం మూడు నెలల సమయంలో అసోసియేషన్ నేతలు సూచించిన సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడంతో ఈ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. గత శనివారం మంత్రితో అసోసియేషన్ నేతలు చర్చలు జరిపారు. అసోసియేషన్ నేతలు 28 సమస్యలను ప్రభుత్వం ముందుంచారు. వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు.

అయితే అన్ని సమస్యల పరిష్కారం కావడానికి సీఎంతోనూ చర్చించి నిర్ణయం తీసుకోవల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. అందుకు తమకు రాతపూర్వకంగా హామి ఇస్తే ఆందోళనను విరమిస్తామని అసోసియేషన్ నేతలు తెలిపారు. దీంతో స్పందించిన మంత్రి రెండు, మూడు రోజుల్లో రాతపూర్వకంగా హామి ఇస్తామని చెప్పారు. మంగళవారం మరోసారి కుటుంబ సంక్షేమ శాఖ కమి షనర్‌తో చర్చలు జరిపారు. ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ ప్రభుత్వం ముందుంచిన అన్ని సమస్యలపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని, వాటి పరిష్కారం కోసం సాధ్యాసాధ్యాలను తెలపాలని ఆదేశించారు. గురువారం సచివాలయంలో మంత్రితో ప్రభుత్వ వైద్యులు సమావేశం కానున్నారు.

ఆ సమావేశంలో ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్లపై రాతపూర్వకంగా హామి ఇవ్వనుంది. వాటిని పరిశీలించిన అనంతరం సాయంత్రం ప్రభుత్వ వైద్యులు ఆందోళన విరమణపై ప్రకటన చేయనున్నారు.

ఏపీ సీఎం చంద్రబాబుకు ఉగ్రముప్పు

●మెట్రో రైలులో తిప్పవద్దు: నిఘావర్గం చీఫ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మావోయిస్టులు, ఉగ్రవాదులు, ఎర్రచందనం స్మగ్లర్ల నుంచి ముప్పు ఉందని ఆంధ్రప్రదేశ్ నిఘావర్గం చీఫ్ హెచ్చరించారు. ఢిల్లీ పర్యటనకు వచ్చే చంద్రబాబును మెట్రో రైలులో కాకుండా బుల్లెట్‌ప్రూఫ్ వాహనంలో ఏపీ భవన్‌కు తీసుకువెళ్ళాలని రెసిడెంట్ కమిషనర్‌ను నిఘావర్గం చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు ఆదేశించినట్టు తెలుస్తోంది. జడ్‌ప్లస్ కేటగిరిలో ఉన్న చంద్రబాబును మెట్రోరైలులో తీసుకువెళ్ళే ప్రతిపాదనను విరమించుకోవాలని ఆయన కోరినట్టు తెలుస్తోంది. గతంలో ఢిల్లీ పర్యటనకు వెళ్ళినపుడు చంద్రబాబుపై మావోయిస్టులు రెక్కీ నిర్వహించారన్న అంశాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించినట్టు ప్రచారం జరుగుతోంది. ఎటువంటి పరిస్థితుల్లోనూ చంద్రబాబును మెట్రోరైలులో తిప్పవద్దని ఇటు వంటి నిర్ణయాలు తీసుకునే ముందు తమతో సంప్రదించాలని సూచించినట్టు సమాచారం. ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టులపై భద్రతా దళాలు కాల్పులు జరిపిన సంఘటన తర్వాత చంద్రబాబును వారు లక్ష్యంగా చేసుకున్నారు. అప్పటి నుంచి చంద్రబాబుకు భద్రత పెంచడంతో పాటు ఆయనను కలిసేందుకు వచ్చిన సందర్శకులను సైతం నిశితంగా పరిశీలిస్తున్న సంగతి తెలిసిందే. జడ్ ప్లస్ భద్రతలో ఉన్న చంద్రబాబుకు అలిపిరి సంఘటన తర్వాత నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ పోలీసులను నియమించిన సంగతి విదితమే.

అశ్రయ్ సంస్థకు మొబైల్ హియరింగ్ క్లినిక్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : సైబరాబాద్ కన్వెన్షన్ సెంటర్ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా మొబైల్ హియరింగ్ క్లినిక్‌ను విరాళంగా ప్రకటించింది.

పేద పిల్లలకు సేవలు అందిస్తున్న ఆశ్రయ్ ఆకృతి స్వచ్ఛంద సంస్థకు వినికిడి యంత్రాలతో కూడిన ఒక మొబైల్ వాహనాన్ని అందజేసింది. తెలంగాణ ఐటిశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ బుధవారం ఈ వాహనాన్ని స్వచ్ఛంద సంస్థకు అందజేశారు. మూగ, చెవిటి పిల్లలకు సహాయం చేస్తున్న ఈ సంస్థకు తనవంతు సహాయం అందించేందుకు సైబరాబాద్ కన్వెన్షన్ సెంటర్ ముందుకు వచ్చింది. ఈ స్వచ్ఛంద సంస్థ 14 ఏళ్ళలోపు మూగ, చెవిటి పిల్లలకు విద్య, ఆరోగ్య కార్యక్రమాలు అందిస్తోంది. ఈ సందర్భంగా 50 మంది పేద చెవిటి పిల్లలకు జయేష్ రంజన్ వినికిడి యంత్రాలు అందజేశారు.

మిషన్ భగీరథ పెద్ద కుంభకోణం

●అన్ని రంగాల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం: మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్

మెదక్ టౌన్, కెఎన్ఎన్: మిషన్‌భగీరథపైపుల కొనుగోలు పెద్ద కుంభకోణమని, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నీరు, నిరుద్యోగ నియామకాల పట్ల ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులకు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ దశలవారీగా ఇవ్వడం చాలా అన్యాయమని మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజ నర్సింహ్మ అన్నారు. బుధవారం మెదక్ అర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువకులకు రావాల్సిన ఉద్యోగాలు ఫైనాన్స్ విభాగంలో పోస్టులను నియమించకుండా ఆలస్యం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒకే సారి రుణమాఫీ చేసింది టీఆర్ఎస్ ప్రభుత్వం దశలవారీగా రుణమాఫీ చేయడం పట్ల రైతులు తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర చెల్లించేలా చూడాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు 4వేల రూపాయలు ఆర్థిక సహాయం ఇస్తానని చెప్పిన మాట కేవలం ఎన్నికల్లో ఓటు మట్టుకేనన్నారు. ఢిల్లీకి వెళ్లిన కేసీఆర్ కంటి ఆపరేషన్ అని చెప్పి గత నాలుగు రోజులుగా ఢిల్లీలో మకాం వేసి ఎటువంటి కేంద్ర ప్రభుత్వంచే ఒప్పందం చేసుకుంటున్నాడో బట్టబయలు చేయాల్సిందిగా ఆయన ఆరోపించారు. ఆశావర్కర్లకు, అంగన్‌వాడీలు, వీఆర్ఓలకు వేతనాలు పెంచి నైజాం రాజుగా పరిపాలన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో నియంత పాలన జరుగుతుందని అసెంబ్లీ అంటే గౌరవం లేకుండా పోయిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఇంధిరాపార్క్ ధర్నా చౌక్‌ను ఎత్తివేయడం ఎంతవరకు సమంజసమన్నారు.

ఇందిరా పార్క్ ధర్నా చౌక్ నుండే కొన్ని వేల సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. టిఆర్ఎస్ పార్టీ కూడా ఇదే ఇందిరా చౌక్‌ను ఉద్యమంలో వాడుకుందన్నారు. ప్రధాన మంత్రి మోడీ దేశంలో ఎక్కడ కూడా అవినీతి లేకుండా ప్రభుత్వం కొనసాగిస్తున్నారని, కానీ తెలంగాణ రాష్ట్రంలో పూర్తి అవినీతికి కూరుకుపోయిందని, ప్రధాని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలన్నారు. తెలంగాణను ఇచ్చింది కేవలం కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. ఎట్టి పరిస్థితిలో పార్టీని వీడే ప్రసక్తేలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే డిసిసి ఎన్నికల పట్ల అంతరాయం కలుగడం వాస్తవమేనన్నారు. ఆయన వెంట మాజీ ఏడుపాయల చైర్మన్ ప్రభా కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో బయల్పడ్డ
పురాతన సంపద





త్రవ్వకాల్లో బయట పడ్డ గుప్త నిధులు

నంద్యాల, కెఎన్ఎన్ : ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒక్కటైన శ్రీశైలంలో పురాతన సంపద బయటపడింది. శ్రీశైలం దేవస్థానం ఆవరణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేపట్టారు. అందులో భాగంగా ఘంటా మండపం జీర్ణోద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టింది. మంగళవారం పురాతన కట్టడాలను తొలగిస్తుండగా ఒక్కసారిగా గుప్త నిధులు బయటపడ్డాయి. దీంతో అభివృద్ధి పనులను దేవస్థానం అధికారులు నిలిపి వేశారు.

ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. పురాతన పంచ మఠాలు అభివృద్ధి చేసేందుకు పురాతన కట్టడాలను భారీ క్రైన్లతో తొలగిస్తున్నారు. అందులో భాగంగా ఘంటా మండపంలో త్రవ్వకాలు జరుపుతున్న సమయంలో పురాతన సంపద బయట పడింది. అందులో బంగారు కడియాలు 3, సుమారు అర కేజీకిపైగా ఉన్నట్లు గుర్తించారు. 18 వెండి నాణెలతోపాటు 20కి పైగా పంచ లోహ నాణెలు అందులో ఉన్నాయి. ఒక చిన్నపాటి బరిణేతోపాటు కుంకుమ భరిణలు లభ్యమయ్యాయి. గుప్త నిధులు బయట పడ్డ వెంటనే అభివృద్ధి పనులను నిలిపి వేశారు. శ్రీశైలం దేవస్థానం ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో వారు హుటా హుటిన అక్కడికి చేరుకున్నారు. పురాతన సంపద బయట పడిందని తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో వారిని నిలువరించేందుకు పోలీసు బలగాలను రంగంలోకి దించారు. ఈ అంశాన్ని పురావస్తు శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. 1,2 రోజుల్లో వారు శ్రీశైలం చేరుకొనే అవకాశాలు ఉన్నాయి. అగమన శాస్త్రం ప్రకారం ఇలాంటి సమయాల్లో అభివృద్ధి పనులను ముందుకు కొనసాగిస్తారా లేదా అన్నది తెలియాల్సి ఉంది. గతంలో ఈ ప్రాంతంలో గుప్త నిధుల కోసం కొందరు అగంతకులు త్రవ్వకాలు జరిపిన సంఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో అభివృద్ధి పనుల్లో భాగంగా పురాతన సంపద బయట పడింది. ప్రస్తుతానికి అధికారులు బయట పడ్డ సంపదను విలువ కట్టే పనిలో నిమగ్నమయ్యారు.

'దేశ సమగ్రతలో జనసేనకు సాటెవ్వరు?'

హైదరాబాద్, ఆంధ్రప్రభ : భారతదేశ సమగ్రత విషయంలో జనసేన నిబద్ధతను ఎవరూ ప్రశ్నించలేనిదని ఆ పార్టీ ఉపాధ్యక్షుడు మహేంద్రరెడ్డి అన్నారు. దేశ సమగ్రతే జనసేన విధానమన్నారు. టీటీడీ బోర్డు కార్యనిర్వహణాధికారిగా ఉత్తరాది ఐఏఎస్ అధికారిని నియమించడాన్ని జనసేన వ్యతిరేకించడం లేదని స్పష్టం చేశారు. ఇదే విధానాన్ని ఉత్తర భారతదేశంలోనూ ఇలాగే అనుసరించాలని మాత్రమే జనసేన కోరుకుంటున్నదన్నారు. అమర్‌నాథ్,మధుర, వారణాసి వంటి పుణ్యక్షేత్రాలలో కూడ పాలకులుగా దక్షిణాది రాష్ట్రాల వారిని నియమించాలనే జనసేన డిమాండ్ చేసిందన్నారు. రెండు రోజుల క్రితం పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన ట్వీట్‌లో భావం కూడా ఇదేనని గమనించాలి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మహేంద్రరెడ్డి విజ్ఞప్తి చేశారు. పలు రకాల వ్యాఖ్యలు చేసేముందు పవన్ ట్వీట్‌ను అర్థం చేసుకోవాల్సిన అవసరముందన్నారు.

పాఠశాలలు మూసేస్తే ఆందోళన: ఎస్ఎఫ్ఐ

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ప్రభుత్వ పాఠశాలలు మూసివేస్తున్న ప్రభుత్వం కేజీ టూ పీజీని ఎలా అమలు చేస్తుందో చెప్పాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వర్‌రావు, కోట రమేశ్ ప్రశ్నించారు. 20 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలను మూసివేస్తామని చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ప్రైవేట్ మెడికల్ ఫీజులు పెంచడాన్ని కూడా ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, జావీద్ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.